ఉత్తేజిత దినపత్రిక



# ఎమ్మిగనూరు శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరు జనవరి 5 పట్టణ శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించనున్న రథోత్సవం అత్యంత వైభవంగా, విజయవంతంగా జరగాలని ఆకాంక్షంచారు. రథోత్సవం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు ముందుగానే చేపట్టామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దివ్య అనుగ్రహం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జనవరి 5 పట్టణ నియోజకవర్గంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల సమస్త ప్రజలందరికీ లింశ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా జాతర శు భాకాంక్షలుస్వామివారి కృపతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం, సౌభాగ్యం సమృద్ధిగా కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. భక్తి, నిష్ఠ, ఆధ్యాత్మికతతో నిర్వహించబడే ఈ పవిత్ర జాతర ప్రజల జీవితాల్లో శుభపరిణామాలకు నాంది పలకాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. శ్రీమతి బుట్టా రేణుక,కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.



## ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలి. జేఏసీ.

రెండో రోజు దీక్షలు కొనసాగింపు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 5 పట్టణ ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తూ ఐదు నియోజకవర్గాల్లో అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని విద్యార్థి,యువజన,ప్రజాసంఘాల జేఏసీ నాయకులు రాజేష్, రంగయ్య,చిన్నిప్రసాద్,లక్ష్మణ్,డిమాండ్ చేశారు. అనంతరం రెండోరోజు రిలే నిరహార దీక్షలు కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతంలో అనేక రకాలుగా వెనుకబడి ఉన్నది ఇక్కడ అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఉంటున్నారు ఇక్కడ సరైన ఉపాధి లేక చాలా మంది చేనేతలు కార్మికులు,మరియు ప్రజలు పొట్ట చేతిన పట్టుకొని వలసలకు వెళు తున్నారు. ఎమ్మిగనూరు అన్ని నియోజవర్గాలకు మధ్యలో ఉన్నది ఇక్కడే జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి అన్నారు అలాగే పక్కన ఉన్న మంత్రాలయం పుణ్య క్షత్రం ఉండటం చేత దేశ విదేశాల నుండి భక్తులకు వస్తుంటారు ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ఉండటం వలన అన్నిటికి దగ్గర అవుతుంది అన్నారు. ఎమ్మిగనూరు లో వేల ఎకరాలు భూములు ఉన్నాయి ఇక్కడే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయి ,త్రాగునీరు కూడా అందుబాటులో ఉన్నాయి అన్నారు కేవలం ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం కొరకు ఉద్యమించడం లేదు అన్ని అన్నారు .మిగతా ప్రాంతాలు అయిన ఆదోని లో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని,పత్తికొండ ను వ్యాపార వాణిజ్య కేంద్రం ఏర్పాటు చేయాలని, మంత్రాలయంను పర్యాటక ప్రాంతం గుర్తిస్తూ,విమానాశ్రయాన్ని నిర్మించాలినీ, ఆలూరు లో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి లక్షల ఎకరాలకు రైతులకు సాగునీరు,త్రాగు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, సావిత్రి, రామలక్ష్మ,మహాదేవమ్మ, రాజోలప్ప, ఉసేనీ,వెంకటేష్,రాము,నాని, పెట్టయ్య, రామంజీ ,తదితరులు పాల్గొన్నారు

## కందనాతి లో పాత కక్షలు మళ్ళీ రగిలింది ఇద్దరూ మృతి మరొకరు విషమంగా ఉంది.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

ఎమ్మిగనూరు జనవరి 5 ఎమ్మిగనూరు మండల పరిధిలోని కరుణాతి గ్రామంలో పాత విషయాలు మళ్లీ పుంజుకున్నాయి చెప్పినారు ఇప్పుడే పోలీసు బలగాలు రావడం జరిగింది అందులో డిఎస్పి ఆమె కూడా వచ్చింది.



# నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది.

**డా. కాకుమాను వెంకట వేణు**

**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**




బారతదేశంలో బి.జె పి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలు గా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు కెటాయింపు చేశారు. ఆ కుటుంబానికి యాభ్కై లక్షల విరాళం మంత్రి పదవులు తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. ఆయన బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. ఈ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను కొంత మంది ఎమ్మెల్యేలు ఖాతరు చేయడం లేదా? ఆయన ఎన్ని చెప్పినా ఎమ్మెల్యేలు తమ మొద్దు నిద్ర వీడటం లేదా? అంటే అవుననే అనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ స్వతంత్రాలు ఏ పార్టీలో ఉండవు. అందుకే కాంగ్రెస్ లో ఎమ్మెల్యేలను, నేతలను డీల్ చేయడం అంత సులువు కాదు. వారిని కార్మోన్ముఖులను చేయడం అంత తేలిక కాదు. గెలిచిన ఐదేళ్ల పాటు పదవిని అనుభవించాలన్న ధోరణి మాత్రమే ఎక్కువగా కనపడుతుంటుంది. కాంగ్రెస్ జాతీయ పార్టీ కావడంతో ప్రాంతీయ పార్టీల తరహాలో పార్టీ చీఫ్ పై ఆధారపడి గెలుపోటములు ఆధారపడి ఉండవు. కాంగ్రెస్ లో ఖచ్చితంగా ఎమ్మెల్యేల పనితీరును ప్రజలు గమనిస్తుంటారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం ఈ నెల నిర్వహించారు. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. నియోజకవర్గాల్లో పర్యటించాలని సూచించారు. తాను కూడా మే 1 తేదీ నుంచి జిల్లాలతో పాటు నియోజకవర్గాలను పర్యటిస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ పదిహేడు నెలల కాలంలో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని,దశాబ్దాల కాలంగా పెండిరగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన లాంటి సమస్యను పరిష్కరించి చరిత్ర సృష్టించామని వాటిని ప్రజల్లోకి బలంగా ఎమ్మెల్యేలు తీసుకెళ్లాలని చెప్పారు. దీంతో పాటు అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశామని కూడా ప్రజలకు వివరించాలని, అందుకు ఎమ్మెల్యేలు జనం బాట పట్టాలని పిలుపు నిచ్చారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధుల విడుదలతో పాటు సన్నబియ్యానికి ఐదు వందల రూపాయల బోనస్ తో పాటు ఇందిరమ్మఇళ్లు, కొత్త రేషన్ కార్డులను కూడా మంజూరు చేస్తున్నా సరైన రీతిలో ప్రజల్లోకి సంక్షమ పథకాలను కాంగ్రెస్ పార్టీ చెప్పుకోలేకపోతుంది. తెలుపు రంగు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యంతో సరికొత్త అధ్యాయం మొదలు పెట్టినా దానిపై పెద్దగా ప్రచారం లేదు. ఉద్యోగ నియామకాల్లో తొలి ఏడాదిలో రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం చెబుతున్నా అది ప్రజల వరకూ చేరడం లేదు. అయితే ఇందుకు కాంగ్రెస్ నేతలతో పాటు ఎమ్మెల్యేలు కూడా పూర్తిగా జనంలో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను తెలియజేస్తే తప్ప పార్టీకి, ప్రభుత్వానికి అనుకూలంగా పరిస్థితులు రావు. కానీ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు తమ నియోజకవర్గాలకు వెళ్లమని చెప్పి దాదాపు పదిహేను రోజులు గడుస్తున్నా ఏ ఒక్కరూ ఆ దిశగా నియోజకవర్గాల్లో పర్యటించడం లేదు. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు హైదరాబాద్ లోనే ఉంటూ పనులు చేయించుకుంటూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు. వీకెండ్ లో మాత్రం నియోజకవర్గం ప్రధాన కేంద్రానికి వెళ్లి అలా పలకరించి వస్తుండం రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. అందువల్లనే ఎమ్మెల్యేల పనితీరుపై రేవంత్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఈ మేరకు హైకమాండ్ కు కూడా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక అందించేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆయన చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేసినా ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినట్లు అయినా సరే ఇప్పటికైనా ఎమ్మెల్యేలు మారతారా? లేదా?

## ఎమ్మిగనూరు పట్టణంలోని 21వ వార్డులో నివసిస్తున్న పెద్దయన మాజీ ఎమ్మెల్యే కీ.శే. కె.ఆర్. హనుమత రెడ్డి గారి కుమారులు కె.ఆర్.



రాఘవరెడ్డి ప్రమాదవశాత్తు కాలికి గాయమై చికిత్స పొందుతూ ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక పరామర్శించారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

. ఎమ్మిగనూరు జనవరి 5 పట్టణ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ ఆయనను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షంచారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పెద్దయన మాజీ ఎమ్మెల్యే కీ.శే. కె.ఆర్. హనుమత రెడ్డి గారి కుమారుడు కె.ఆర్. ఓంకార్ రెడ్డి , మనవల్లు పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి .జిల్లా ఉపాధ్యక్షులు కె ఆర్ మురహరి రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్ష రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ ఉ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివ ప్రసాద్ , జిల్లా మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, గుడికల్ అల్తాఫ్ గార్లు, పట్టణ కార్యదర్శి గురువ మాభాషా,గోనెగండ్ల మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ముల్ల రఫీక్ ,నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , గంగా రెడ్డి , గట్టు జయ రాముడు , పూర్ణ నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే డాక్టర్. బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 5 పట్టణ లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నివాసంలో శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవరగట్ట మల్లేశ్వర స్వామి పత్తికొండ గురవయ్యలచే పంచామృత పాలాభిషేక పూజలు, నృత్య ప్రదర్శనలు మరియు భక్తి శ్రద్ధాభక్తులతో కూడిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

లిఈ పూజా కార్యక్రమం ద్వారా జాతర విజయవంతంగా జరగాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుభిక్షం మరియు శుభఫలితాలు కలగాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాఘవేంద్ర స్వామి సన్నిధిలో అగ్ర దర్శకుడు తేజ.మంత్రాలయం.

ప్రముఖ తెలుగు సినీ అగ్ర దర్శకుడు తేజ తెలుగుదేశం పార్టీ నాయకుడు పాలకుర్తి తిక్కా రెడ్డి తో కలసి ఆదివారం మంత్రాలయం వచ్చారు. రాఘవేంద్ర స్వామి మఠం చేరుకున్న వీరికి సీఐ రామానుజులు తెదేపా మండల నాయకుడు పన్నగ వెంకటేశప్ప స్వామి అమర్నాథరెడ్డి నరసింహా మఠం అధికారులు స్వాగతం పలికారు. మఠం చేరుకున్న వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి హారతి ఇచ్చారు. త్వరలో నూతన నటులతో కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తేజతో ఫోటోలు తీసుకోవడానికి మఠం అధికారులు సిబ్బంది భక్తులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపీ నరసింహా మూర్తి, సూపరింటెండెంట్ అనంతపురాణిక్, శ్రీపతి ఆచార్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, మఠం ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి, పరమేశు తెదేపా నాయకులు పన్నగ వెంకటేశప్ప స్వామి, అమర్నాథ్ రెడ్డి, , నరసింహ, రామకృష్ణ, సూగురు మాజీ సర్పంచ్ ఈరన్న, సుజ్ఞానం తదితరులు ఉన్నారు

## ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతర శుభాకాంక్షలు

– ఎమ్మిగనూరు శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. స్వామివారి కృపతో అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, శాంతియుతంగా ఉండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను.



ఉత్తేజిత దినపత్రిక

## మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.వి శ్యాంబాబు





**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ, పెండేకల్లు ఆర్ఎస్,నునుసురాళ్ళ, నల్లగుండ్ల గ్రామాల యందు పలు అభివృద్ధి పనులను పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు సోమవారం రోజున ప్రారంభించారు. ముందుగా రామ కొండ గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పెండేకల్ ఆర్.ఎస్ గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెండేకల్ ఆర్ఎస్ నందు వికసిత్ భారత్ జీ రాం జీ పథకంలో భాగంగా అధికారుల ఆధ్వర్యంలో 125 రోజుల ఉపాధి హామీ దినాల పోస్టర్ ను విడుదల చేసి గ్రామ సభను నిర్వహించారు.అనంతరం నునుసురాళ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కోసం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆయన ప్రారంభించారు.చివరిగా నల్లగుండ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కొరకు ఇంటింటికి వేసిన త్రాగునీటి కొళాయి లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ రామచంద్ర రెడ్డి,ఏపీడి లక్ష్మన్న,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,ఏపీవో హేమ సుందర్,సర్పంచ్ హారిక,సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి, మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి,ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, మాజీ సర్పంచ్ మసాలా శీను,జనసేన రాజశేఖర్,రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,మాజీ ఎంపీపీ గురు స్వామి, బర్మ వీరేష్, జొన్నగిరి కృష్ణ,నల్లగుండ్ల రవి,నునుసరాల్ల రామాంజనేయులు, టి.ఏ లు,రూరల్ సీఏ పులి శేఖర్,తుగ్గలి జొన్నగిరి ఎస్సైలు నరేష్,మల్లికార్జున, పోలీస్ సిబ్బంది, తదితర మండల కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి శబరి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మిట్టకందాల గ్రామం లో అమీలియో హాస్పిటల్స్ వారి ఉచిత వైద్య శిబిరం.**

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**




జనవరి 4వ తేదీన నంద్యాల జిల్లా పాములపాడు మండలం లోని మిట్టకందాల గ్రామం లో అమీలియో హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం శ్రీమతి డా.బైరెడ్డి శబరి రెడ్డి జన్మదిన సందర్భంగా మిట్టకందాల గ్రామం లో ఏర్పాటు చేయడంజరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న నంద్యాల డిప్ట్ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి రెడ్డి వీరాభిమాని లింగాల కిరణ్. వెంకట శివుడు. గ్రామ ప్రజలు కేక్ కట్ చేసి బైరెడ్డి శబరి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ గ్రామ పెద్దలుమాట్లాడుతూ డాక్టర్లు దైవంతో సమానమని ప్రజలు ఎక్కడ ఇబ్బందులలో ఉన్న అక్కడికేవెళ్లి పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందిస్తారనీ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రజలు ఈ వైద్య పరీక్ష సేవలను సుమారుగా 200 మంది సద్వినియోగం చేసుకున్నారు కర్నూలు నగరానికి చెందిన అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్.అశ్వినీ(అసిస్టెంట్ గైనిక్), డాక్టర్ అరుణ్ (అసిస్టెంట్ జనరల్ మెడిసిన్), ఆప్తోల్మాలజీ టెక్నిషియన్స్ చంద్ర శేషు , డిఇసిహెచ్ఓ డిఇసిహెచ్ఓ టెక్నీషియన్ కళ్యాణి మరియు అమీలియో స్టాఫ్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు

కంటిచూపు, షుగర్, బీపీ, ఈసీజీ, 2డి. ఈ సి హెచ్ ఓ తదితర పరీక్షలు చేసి అవసరం మేరకు ఉచితంగా మందులు, ఉచిత మాస్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలదగ్గరకు వచ్చి ఉచితంగా వైద్య సేవలను అందజేయడం అభినందనీయమని ఇలాంటి సేవలను అందిస్తున్న వైద్యులు లక్ష్మ ప్రసాద్ చాపె ప్రశంసనీయులని వారి సేవలు ఇలాగే కొనసాగాలని అదేవిధంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.అమీలియో వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలకోసం జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామల పెద్దలు తమను సంప్రదించవచ్చునని ఆ గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## మౌలిక సదుపాయాలు పట్టించుకోని పాలకులు ఉ నందికొట్కూరులో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నిరసన..

**ఉత్తేజిత ప్రతినిధి పందికొట్కూర్ జనవరి 05**




నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి చెరుకు చెర్ల గాబ్రియల్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులు ఉండగా సుమారు 70 వేల మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. పట్టణ ప్రజల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఓసీ వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, చిన్న రైతులు, పేద ప్రజలేనని పేర్కొన్నారు.మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పన్నుల భారం పెరుగుతున్నదే తప్ప, ఆశించిన స్థాయిలో పట్టణాభివృద్ధి జరగలేదని విమర్శించారు. గతంలో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం రద్దు కావడంతో కూలీలకు ఉపాధి లేక వలసలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా మారిందని, బోర్ల ద్వారా ఉప్పు నీరు సరఫరా కావడం వల్ల ప్రజలు చర్మవ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్నులు, నిత్యావసర ధరల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సమ్మర్ స్టోరేజ్ విధానంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంతో పాటు పట్టణ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఎస్.బేబీ, బి.లక్ష్మదేవి, ఎస్.ముత్తు, జాబి, మల్లమ్మ, మణికుమారి, జిల్లా నాయకులు కె.సామన్న, మాదన్న, వేల్పుల ఏసన్న, లింగాల శ్రీనివాసులు, షికారి మధు, ఎస్.మహబూబ్ బాషా, ఎస్.ముజుఫ్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల భూములపై ప్రభుత్వ దాడి ఉ చిన్నకాకినిలో వర్క్ బోర్డు జీవో రద్దు చేయాలి..

### జీవో ఉపసంహరణ లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం: వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నేతలు..

**గుంటూరు, మంగళగిరి.ఉత్తేజిత ప్రతినిధి..**




నందికొట్కూరు జనవరి. 05

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్నకాకిని గ్రామంలో ఉన్న 71.57 ఎకరాల వర్క్ బోర్డు భూమిని ఇండస్ట్రియల్ పార్క్కు కేటాయిస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణమే రద్దు చేయాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ నేతలు డిమాండ్ చేశారు.నేషనల్ హైవేఉ16కు కేవలం 1.7 కిలోమీటర్ల దూరంలో కోట్ల రూపాయల విలువైన వర్క్ బోర్డు భూమిని పరిశ్రమల పేరుతో కేటాయించడం మైనారిటీల హక్కులపై దాడిగా అభివర్ణించారు. మైనారిటీల సంక్షమం కోసం కేటాయించిన భూమిని పరిశ్రమలకు అప్పగించడం అన్యాయమని, ఇది ప్రజావ్యతిరేక నిర్ణయమని వారు మండిపడ్డారు.

ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ అంశాన్ని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నియోజకవర్గ నేత యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సమన్వయకర్త డా. సుదీర్ దారా, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జీవో రద్దు అయ్యే వరకు ఉద్యమ ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు.

మైనారిటీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సీపీ అని, 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలనే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ జబ్బార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ట్రేడింగ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మోమిన్ మన్సూర్, టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ అహ్మద్, వైస్ ఎంపీపీ నభీరసూల్, కౌన్సిలర్లు నాయబ్, రవూఫ్, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ భాష, లడ్డు, ఉస్మాన్, రహంతుల్లా, ఉసేన్, వలి, రషీద్, ఆశం, మాబూ, గురౌద్దీన్, షఫీ, రియాజ్ తదితర వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# తండ్రి మించిన తనయుడు రామ్మోహన్ నాయుడు

**డా. కాకుమాను వెంకట వేణు**

**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఇప్పుడు టీడీపీలో ప్రధానంగా మారారు. కేంద్ర మంత్రి పదవి చిన్న వయసులోనే దక్కడం ఒక ఎత్తైతే.. చంద్రబాబు గుడ్ లుక్స్ లో రామ్మోహన్ నాయుడు ఉన్నారన్నది వాస్తవం. ఇక అదే సమయంలో లోకేశ్ టీంలోనూ కింజారపు రామ్మోహన్ నాయుడు నెంబర్ వన్ పొజిషన్ లో ఉన్నారు. అందుకే రామ్మోహన్ నాయుడుకు ఎనలేని ప్రాధాన్యత ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ లభిస్తుంది. ఢిల్లీలో కూడా గతంలో మాదిరిగా సీనియర్ నేతలకు అవకాశమివ్వకుండా కింజారపు రామ్మోహన్ నాయుడుకు మాత్రమే చంద్రబాబు బాధ్యతలను అప్పగించారు. టీడీపీ పార్లమెంటు సభ్యులను ఏకతాటిపైకి తీసుకు వెళ్లడం దగ్గర నుంచి రాష్ట్రానికి అవసరమైన నిధులను రాబట్టడంలో రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని, అదే విధంగా ప్రాజెక్టులను కూడా వేగంగా గ్రౌట్కండ్ కావడంలో కృషి చేస్తున్నారన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి.

వారసత్వాన్ని అందిపుచ్చుకుని. రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు ఉన్నప్పుడు కూడా పార్టీలో కీలకంగా ఉండేవారు. ఆయన కూడా కేంద్రమంత్రిగా పనిచేశారు. ఎర్రన్నాయుడు మరణం తర్వాత రాజకీయ



వారసత్వాన్ని అందిపుచ్చుకున్నఆయన తనయుడు కింజారపు రామ్మోహన్ నాయుడు 2014 నుంచి వరసగా మూడు సార్లు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2014, 2019, 2024లో వరసగా హ్యాట్రిక్ విజయాలను సాధించి తండ్రి బాటలోనే కింజారపు రామ్మోహన్ నాయుడు నడుస్తున్నాడని చెప్పాలి. రామ్మోహన్ నాయుడు 2014లో గెలిచినప్పటికీ నాడు విజయనగరం ఎంపీ అశోక్ గజపతిరాజుకు పౌరవిమానయానశాఖ దక్కడంతో పాటు సీనియర్ నేతలకు చంద్రబాబు అవకాశం ఇచ్చారు. అయితే 2024లో మాత్రం యంగ్ టీంను ప్రోత్సహించడంలో భాగంగా కింజారపు రామ్మోహన్ నాయుడును కేంద్ర మంత్రి పదవికి ఎంపిక చేశారు. కింజారపు కుటుంబంలో రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉండగా, బాబాయి అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నారు. రామ్మోహన్ నాయుడును అసలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయించాలని భావించినా అచ్చెన్నాయుడు ఇద్దరం అసెంబ్లీకి ఎందుకని అనడంతో రామ్మోహన్ ను పార్లమెంటు ఎన్నికలకు పోటీ చేయించారంటారు. అయినాసరే కింజారపు రామ్మోహన్ నాయుడుకు లోకేశ్ దగ్గర కావడంతో ఆయనకు తొలి విడత మంచి ప్రయారిటీ లభించింది. తొలి నుంచి పార్టీని నమ్ముకుని అంటిపెట్టుకుని ఉన్న కుటుంబం కావడంతో వారికి ప్రాధాన్యం ఇచ్చి యువతకు అవకాశమిచ్చారు చంద్రబాబు నాయుడు. కింజారపు రామ్మోహన్ నాయుడు కూడా ఢిల్లీలో ఇప్పుడు చంద్రబాబు

నాయుడుకు అన్ని రకాలుగా సహకరిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీకి వెళితే కేంద్ర మంత్రుల అపాయింట్ మెంట్స్ నుంచి ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా అపాయింట్ మెంట్స్ కూడా ఆయన దగ్గరుండి చూసుకుంటున్నారు. ఎప్పుడు ఢిల్లీకి చంద్రబాబు వచ్చిన ఆయన పర్యటనలో కింజారపు రామ్మోహన్ నాయుడు ఉంటారు. అదే ఆయనకు ఇచ్చే ప్రాధాన్యత అనుకోవచ్చు. అదే సమయంలో తనకు అప్పగించిన బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తుండటం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలగడం కూడా రామ్మోహన్ నాయుడుకు అవకాశం తెచ్చిపెట్టినట్లు పలువురు చెబుతున్నారు. మొత్తం మీద ప్రస్తుతం చంద్రబాబు విశ్వసించే నేతల్లో కింజారపు రామ్మోహన్ నాయుడు ముందు వరసలో ఉంటారన్నది మాత్రం వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే లోకేశ్ తర్వాత రామ్మోహన్ నాయుడును చంద్రబాబు బాగా ఇష్టపడతారంటారు.



## ఎన్ఆర్జీఎస్ గ్రామసభలో వాగ్వాదం.. గంటలోనే ముగిసిన సమావేశం..

**ఉత్తేజిత ప్రతినిధి... నందికొట్కూరు జనవరి 05**

నంద్యాల జిల్లా మిద్తూరు మండలం పీర్సాహెబ్పేట గ్రామంలో సోమవారం ఎన్ఆర్జీఎస్కు సంబంధించిన గ్రామసభను ఎన్ఆర్జీఎస్ ఏపీవో నాగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

గ్రామసభకు ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరమ్మ హాజరు కాలేదని, అలాగే సమావేశానికి హాజరవుతున్న వారి సంఖ్యపై గ్రామసభలో ఎంపీ వర్గానికి చెందిన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్డే విష్ణు ఏపీవోను ప్రశ్నించారు.

ఇదే సమయంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన సోమ సుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి ఎన్ఆర్జీఎస్ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేస్తూ పాత సమస్యలను లేవనెత్తారు. దీంతో గ్రామసభలో ఎంపీ, ఎమ్మెల్యే ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మిద్తూరు ఎస్సై జోక్యం చేసుకొని ఇరువర్గాలను నచ్చజెప్పడంతో సమస్య సర్దుమణిగింది. అనంతరం గ్రామసభ పట్టుమని గంటలోనే రసాభాసగా ముగిసింది.




## నందికొట్కూరులో సహకార సొసైటీ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు..

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ జనవరి..05**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని కాలేజీ రోడ్డులో ఉన్న సహకార సొసైటీ బ్యాంకు ఎదుట సోమవారం సహకార సొసైటీ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జూపాడు బంగ్లా, మిడుతూరు, పగిడ్యాల, పీర్సరావుపేట మండలాలకు చెందిన సొసైటీ సీఈఓలు, సిబ్బంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.సొసైటీ సీఈఓ రబ్బానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షల్లో 2014ఉ2024 మధ్య కాలానికి సంబంధించిన రెండు పీఆర్సీలను అమలు చేయాలని, 2024లో నియమితులైన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు కెపాసిటీ పే నిబంధనలు లేకుండా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోతే నాలుగు రోజుల పాటు నిరసన దీక్షలను కొనసాగిస్తామని సొసైటీ సిబ్బంది హెచ్చరించారు.



శ్రీమఠంలో మధ్వ కారిడార్లో తెదేపా నాయకుడు పాలకుర్తి తిక్కా రెడ్డి స్టార్ డైరెక్టర్ తేజ పన్నగ వెంకటేశప్ప స్వామి



శ్రీమఠం అధికారులతో పాలకుర్తి తిక్కా రెడ్డి, స్టార్ డైరెక్టర్ తేజ, పన్నగ వెంకటేశప్ప స్వామి

